

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | అక్టోబర్ 31 2023 | www.navatelangana.com

సకుటుంబ సపరివార సమేతంగా..

అభ్యర్థి కోసం ప్రజల్లోకి కుటుంబ సభ్యులు

- అభ్యర్థుల గెలుపునకు కుటుంబ సభ్యుల ప్రచారం
- మహిళా ఓటర్లను ఆకర్షిస్తున్న అభ్యర్థుల భార్యలు
- తండ్రుల కోసం బిడ్డల తాపత్రయం
- ఇంటింటికీ వెళ్లి వినూత్న రీతిలో ప్రచారం
- అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర
- ప్రజల నుంచి మంచి స్పందన

ఎన్నికల్లో మనకు ప్రత్యేక్షంగా కనిపించేది అభ్యర్థే. కానీ అతని గెలుపునకు అనేక మంది కష్టపడతారు. పార్టీ కార్యకర్త నుంచి అధినేత వరకు అందరూ కలిసి కట్టుగా పనిచేస్తారు. అలాగే కుటుంబ సభ్యులు కూడా అభ్యర్థి గెలుపులో కీలకపాత్ర పోషిస్తారు. ఎప్పుడు బయటకు రాని వారు కూడా ఎన్నికల సందర్భంగా బయటకు వచ్చి ప్రచారం నిర్వహిస్తారు. ప్రస్తుత ఎన్నికల్లో కూడా భర్తల కోసం భార్యలు, తండ్రుల కోసం బిడ్డలు.. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

2లో..

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ తరఫున ప్రచారం నిర్వహిస్తున్న ఆయన సతీమణి సబితాఆనంద్



వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ తరఫున ప్రచారం నిర్వహిస్తున్న ఆయన కూతురు అనన్య

రూ.99 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-చందానగర్

ఎన్నికల తనిఖీల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా చందానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా డబ్బు తరలిస్తున్న ఓ వ్యక్తి వద్ద పోలీసులు రూ.99లక్షలు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చందానగర్ పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు చందానగర్‌లోని జాకీ షోరూం ఎదురుగా తనిఖీలు నిర్వహించారు. హాఫీజ్‌పేట మార్తాండనగర్‌కు చెందిన వైదల నాగరాజు వాహనాన్ని పోలీసులు అడ్డుకుని తనిఖీలు చేశారు. అందులో రూ.99లక్షలు గుర్తించారు. ఆ డబ్బుకు సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఆ డబ్బులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాగరాజుకు అరెస్టు చేశారు.



బీఫాం వచ్చే వరకూ నా పోరాటం ఆగదు

- నాకే మహేశ్వరం టికెట్ కేటాయించాలి
- బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి
- కాంగ్రెస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం
- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- చిగురింత వెంటే ఉంటామని స్పష్టీకరణ

4లో...

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- చేవెళ్ల ఎమ్మెల్యేగా నన్ను మళ్లీ గెలిపించండి
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- చేవెళ్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య
- శంకర్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

4లో...

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్ హయంలో అభివృద్ధి శూన్యం
- చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

3లో...

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు పాత్ర కీలకం

- ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు సంచార రథాలు
- జిల్లా ఎన్నికల అధికారి భారతి హెూలీకేరీ
- ప్రచారం రథం ప్రారంభం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు పాత్ర ఎంతో కీలకమైనందున అర్హులైన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి భారతి హెూలీకేరీ పిలుపునిచ్చారు. ప్రస్తుత శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని అర్హులైన ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టామని ఆమె తెలిపారు. ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ, పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో శాసనసభా నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన సంచార రథాల (మొబైల్ వాహనాల)ను సోమవారం కలెక్టర్ పచ్చజెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచార రథాల ద్వారా గ్రామ గ్రామాన ప్రచారం చేయిస్తూ ఓటింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా



జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్

మిగతా 2లో...

బేకరీలో ఓయన్ పేలుడు

- ఇద్దరికి గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-రాజేంద్రనగర్

బేకరీలో ఓవెన్ పేలిన ఘటనలో ఇద్దరు గాయపడ్డా డు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాత బస్తీకి చెందిన వసీం వట్టేపల్లి బి.కె.పురంలో జామ్ జామ్ బేకరీని నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే కార్మికుడు ఇజాజ్‌తో కలిసి వసీం బేకరీ పనులు చేస్తుండగా అక్కడ ఉన్న ఓయన్ అకస్మాత్తుగా భారీ శబ్దంతో పేలింది. దీంతో ఇద్దరూ ఎగిరి కొంత దూరంలో పడ్డారు. ఇద్దరికీ గాయాలు కావడంతో వెంటనే స్థానికులు వారిని 108లో ఆస్పత్రి కి తరలించారు. ఇందులో వసీం పరిస్థితి విషమంగా ఉందని అక్కడి వైద్యులు తెలిపారు. అకస్మాత్తుగా భారీ శబ్దం రావడంతో స్థానికులు సిలిండర్ పేలి ఉండవచ్చని భావించారు. కానీ చివరకు బేకరీని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఓయన్ పేలి ఈ ఘటన జరిగిందని పోలీసులు స్పష్టం చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



'ఎన్ని' కళలు



శంకర్‌పల్లి : ప్రచారంలో భాగంగా హెయిర్ కట్టింగ్ చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య



శంకర్‌పల్లి : ప్రచారంలో భాగంగా దప్పు కొడుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య

సకుటుంబ సపరివార సమేతంగా..

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల నుంచి దాదాపు అభ్యర్థులు ఖరారు అయ్యాయి. ఒకటి, రెండో చోట్ల మినహా మిగతా చోట్ల అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రచారం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుకుంటూ ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. అయితే నియోజకవర్గంలో వివిధ మండలాల్లో షెడ్యూల్ ప్రకారం ప్రచారం నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో నేరుగా అభ్యర్థే ప్రచారం చేస్తుంటే మరికొన్ని గ్రామాల్లో పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్నారు.

అయితే ఈ ప్రచారంలో అభ్యర్థుల కుటుంబ సభ్యులు కీలకంగా మారారు. అభ్యర్థుల కోసం వారి కుటుంబ సభ్యులు ప్రచారంలోకి దిగారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా తమ భర్తల గెలుపునకు భార్యలు విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. పరిగి, తాండూర్, వికారాబాద్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల తరపున వారి భార్యలు ప్రచారం నిర్వహిస్తూ మహిళా ఓటర్లను అకట్టుకుంటున్నారు. ఇలా బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు చెందిన కుటుం బ సభ్యులు ప్రచారంలో పాల్గొంటూ తమ వారి గెలుపునకు శ్రమిస్తున్నారు. అభ్యర్థి కోసం కుటుంబ సభ్యులంతా ప్రజల్లోకి రావడంతో ప్రచారం ఊపందుకుంది.



యాలాలలో ప్రచారం నిర్వహిస్తున్న పైలెట్ రోహిత్‌రెడ్డి తల్లి ప్రమోదీని దేవి

ప్రచారంలో కుటుంబ సభ్యులు :

– వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ తరపున ఆయన సతీమణి మెతుకు సబితాఆనంద్ ధరూర్ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్నారు.

– అలాగే కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కమార్ తరపున ఆయన కూతురు అనన్య ధరూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

– తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి తరపున ఆయన సతీమణి ఆర్తిరెడ్డి తాండూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే తాండూర్, యాలాల మండలాల్లో పైలెట్ రోహిత్‌రెడ్డి తల్లి, జడ్పీటీసీ ప్రమోదీని దేవి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

– పరిగి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి తరపున ఆయన సతీమణి కొప్పుల ప్రతిమారెడ్డి పరిగి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

– ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తరపున ఆయన కుమారుడు ప్రశాంత్‌రెడ్డి(బంటి) విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బంటి కీయాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. ఒక దశలో బంటికే టికెట్ వస్తుందని అందరూ భావించారు. అయితే కిషన్‌రెడ్డికే టికెట్ కేటాయించడంతో తండ్రి కోసం బంటి తీవ్రంగా శ్రమిస్తున్నారు.

– చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య తరపున ఆయన కుటుంబ సభ్యులు, నవాబుపేట జడ్పీటీసీ సభ్యురాలు కాలె విజయలక్ష్మి, ఎంపీపీ కాలె భవానిలు ప్రచారం నిర్వహిస్తున్నారు.

– శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ తరపున ఆయన సతీమణి, కార్పొరేటర్ పూజితగౌడ్ ప్రచారం నిర్వహిస్తున్నారు.



చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య తరపున ప్రచారం చేస్తున్న ఆయన కుటుంబ సభ్యులు

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకున్నామని అన్నారు. అలాగే, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)ల పని తీరుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఈవీఎం డెమోన్‌స్ట్రేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రజలు ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవడంతో పాటు ఈవీఎం, వివి.ప్యాట్ ల పనితీరుపై ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్ కుమార్, డీఆర్డీఏ పీడీ, స్వీప్ నోడల్ అధికారి ప్రభాకర్, ఆర్డీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి : నోడల్ అధికారులను ఆదేశించిన కలెక్టర్

ఎన్నికల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌తో కలిసి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బందీగా జరిగేలా చూడాలని, పట్టుబడిన వాటిని ఎన్నికల నియావళి మేరకు సీజ్ చేయాలన్నారు. ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బృందాల ద్వారా సమీక్షించుకుని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. రోజువారీ నివేదికలను అందించాలని ఆదేశించారు.

చెక్ పోస్ట్ లలో నిఘా పెంచి ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని, నగదు దొరికితే ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీకి అన్ని ఆధారాలతో సమర్పించాలని సూచించారు. అధికారులు ఎన్నికల విధులలో ఏమాత్రం నిర్లక్ష్యం పనికి రాదని తెలిపారు. ఫిర్యాదులపై నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు స్పందించే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో తమ విధులను నిర్వర్తించాల్సిందిగా సూచించారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

- ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
- స్వీప్ నోడల్ అధికారి అధికారి ఎన్ మల్లేశం



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ఓటు వజ్రాయుధం లాంటిదని, దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని మంచి పాలకులను ఎన్నుకోవాలని స్వీప్ నోడల్ అధికారి మల్లేశం అన్నారు. స్వీప్ ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటింగులో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అందరూ పాల్గొనేలా చూడాలన్నారు. ప్రపంచ దేశాలలో అతి పెద్ద ప్రజాస్వామ్య 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అవ్వడానికి మంగళవారం చివరి అవకాశం ఉన్నందున తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. డీటీడీఓ ఆర్. కోటాజి, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డిలు పాల్గొని ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌లోకి చేరికలు కొనసాగుతు న్నాయి. పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. దొంతి సత్యనారాయణగౌడ్, రామచందర్ రెడ్డి, సాయి రెడ్డి, దీపక్ గౌడ్, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ చారి, ఆనంద్ గౌడ్, సతీష్, మహేష్, శ్రీపాల్ గౌడ్, మహిళ నాయకులు సుధ రాణి, రాధ యూత్ సభ్యులు పార్టీలో చేరారు.

'హస్తం గుర్తుకే ఓటేద్దాం- కాంగ్రెస్‌నే గెలిపిద్దాం'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్‌ను గెలిపిద్దామని హాఫీజ్‌పేట్ కార్పొరే టర్ పూజితగౌడ్ అన్నారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ ముదిరాజ్, రవి కుమార్, రాజు ముదిరాజ్, యుగేందర్, శ్రీనివాస్ దొంతి రాజు ముదిరాజ్, అంజయ్య, రాధ, తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి గెలిచి కేసీఆర్‌కు కానుకగా ఇస్తాం

- ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ



నవతెలంగాణ-చందానగర్

మూడోసారి గెలిచి కేసీ ఆర్‌కు కానుకను ఇస్తామని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ ప రిధిలోని శివాజీనగర్ కాలనీ వాసులతో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. అన్నివర్గాలకు న్యాయం చేశామన్నారు. శేరిలింగంపల్లిని అన్నివిధాలా అభివృద్ధి చేసినట్టు తెలిపారు. మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ సంద ర్భంగా కాలనీవాసులు గాంధీకి పూర్తి మద్దతు తెలిపారు. గాంధీని తప్పకుండా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చందా నగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్, ప్రవీణ్, నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, సచిన్ అగర్వాల్, ప్రసాద్, పండరీ, ధనుంజయ్,లక్ష్మీ నారాయణ, కరుణాకర్, నరేందర్ బల్లా, సందీప్, యశ్వంత్ పాల్గొన్నారు.

'బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించాలి '

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రానున్న ఎన్నికల్లో బీసీ లకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు ఈటల రాజేందర్‌ను కలిశారు. ఈ సందర్భంగా భేరి రామచందర్‌యాదవ్ మాట్లాడుతూ 50 శాతం మంది బీసీలకు టికెట్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్‌యాదవ్ శ్రీరామ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



ఓట్ల ముచ్చట్లు

సూత్రధారులు ఎవరు

అందినట్టు అంది చేజిక్కి
బుజు పట్టిన ముసుగులవి
ఏది ఎటు పోవాలో తెలియదు
అన్ని తమైవస్తున్నారు
అవుట్ డోర్ సారే
దూతలంతా హస్తినాలో పర్యవేక్షణ
ఎన్నాండింగ్తో రోజంతా
తడబడితే బేడిసికొట్టింది
ఈ స్వేచ్ఛ చెదరంగంలో గాలి పీల్చుకోలేని
మరణాహెూమమ్ తలపెట్టింది
ఏవేవో ఏమోకాని
ప్రజాస్వామ్య పరిరక్షణ లేదు
వాళ్ల మొట్టికాయల మాటలతో
ఏండ్లు మొత్తం ఎలక్షన్స్ సూత్రాలు
వినాలి కాబోలు నట్టింట ఉరిముచ్చట్లు
వార్ వన్ సైడ్ ఈ చాణక్యం
ప్రలోబాలు పూర్తయినట్లే
మందు పావుతో పరిభ్రమిస్తూ
ఏ కాకిలా ఉంటే
యంత్రతరుణంలో స్రవిస్తుంది
గుట్టచప్పుడు కోతేమి కాదు
బుటాయించుదు నేర్చుకోవాలి
స్వార్థ చింతన లేకుండాఉండాలి
ముందు అలోచించకుండా ఉంటే
సూత్రదారులు గుర్తు పట్టడం కష్టం
ఒడిచటం పెద్దకష్టమేమి కాదు
తెలివి ఉన్న వాళ్ళం
ప్రతిది పరోక్షంగా ఎదుర్కొందాం
ఏండ్లు ఒప్పాజెపినం
నిరుద్యోగులుగా మనల్ని
ఎగ్జామ్స్ పేరుచెప్పి పేపర్ లేకేజెస్ తో
బ్రతుకులు రోడడెంట తీపించారు
దుర్భేద్యమైన అరాచకాని సంగనాపుద్దాం
సంగతి మరవొద్దు
మూలాలు ఒకటే చెప్పింది చెప్పటం
అచరణ వ్యవహారణ లేని గాలి ముచ్చట్లు
లేకపోతే భవిష్యత్తు
ప్రమాదానికి హెచ్చరిక రా వెర్రి

– బూర్గుగోపికృష్ణ
7995892410

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

● టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. షాబాద్ మండలం తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ జోగు వెంకటయ్య, 50 మంది కార్యకర్తలతో నగరంలోని రేవంత్ రెడ్డి నివాసం లో కాంగ్రెస్‌లో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా భీంభరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం జోగు వెంకటయ్య మాటా ్లడుతూ.. తాళ్లపల్లి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీగా వివిధ హోదాల్లో ఉండి పేద ప్రజలకు ఎన్నోరకాల సేవలు అందించానని తెలిపారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి మధుసూదన్ రెడ్డి, నాయకులు పామైన నర్సింహులు, రవీందర్ నాయక్, కావలి శ్రీను, అనంతరెడ్డి, బంటు కిష్టయ్య తదితరులు ఉన్నారు.



మాజీ ఎంపీటీసీ జోగు వెంకటయ్య,తదితరులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయం



మాజీ సర్పంచ్ జిల్లా శోభారాములు

నవతెలంగాణ-యాచారం

బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపు ఖాయమని మాజీ సర్పంచ్ జిల్లా శోభారాములు అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలోని ఓటర్లు అందరూ కారు గుర్తుకే ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా శోభారాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే గులాబీ జెండాను గెలిపిస్తాయన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేదలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్యగౌడ్, పాలకూర లక్ష్మీపతిగౌడ్, గండికోట యాదయ్య, కాసాని రవి, మహేష్, బుచ్చిరెడ్డి, సమద్, శ్రీరాములు, కైసర్, అక్బర్, జంగయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేనా భీంభరత్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి పామేనా భీంభరత్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని పల్లె శంకర్‌పల్లి, పతేపురం, బుల్కాపూర్, బంగ్లాగడ్డ, టంగుటూర్ గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు జనార్దన్‌రెడ్డి, వై. ప్రకాశ్‌గుప్తా, ఏనుగు రవీందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, పతేపురం కౌన్సిలర్ జొన్నాడ రాములు, మాజీ వార్డు సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మహబూబ్ హుస్సేన్, టంగుటూరు అంతయ్య, ప్రశాంత్, సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదిరెడ్డి, నాయకులు బల్వంత్ రెడ్డి, శంకరయ్య, అస్లాం, మైసయ్య, ఉన్నారు.



అభివృద్ధిని చూసే సబితమ్మకు ఓటు వేయండి : జడ్పీటీసీ

నవతెలంగాణ-కందుకూరు

అభివృద్ధిని చూసి బీఆర్ ఎస్ అభ్యర్థి సబితమ్మకు ఓటు వేయాలని జడ్పీ టీసీ బొక్క జంగారెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సోమవారం కందుకూరు మండలంలోని జైతారం గ్రామంలో సర్పంచ్ సదాలక్ష్మి పుల్లారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి సబితమ్మ గెలవాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కొనసాగాలంటే సబితమ్మ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. మహే శ్వరం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే సబితమ్మతోనే సాధ్యమవుతుందని వివరించారు. ఆమె గెలిస్తేనే మెడికల్ కాలేజీ, దాసర్లపల్లి గేటు వరకు మెట్రో రైలు నిర్మాణ పనులు పూర్తవుతాయని తెలిపారు. కందుకూరు మండలంలో అత్యధిక నిధులు తీసుకొచ్చి కందుకూరు మండలాన్ని సబితా ఇంద్రారెడ్డి, అభివృద్ధి పథంలో తీసుకెళ్లిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరొక్కసారి అధికారంలోకి వస్తే, పింఛన్ల పెంపు, ప్రతి ఒక్క కుటుంబానికి కేసీఆర్ బీమా పథకం, రూ.400లకే సిలిండర్ అందిస్తుందన్నారు.అంతేకాకుండా మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కూడా కల్పిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ అభివృద్ధిని ఆశ్వర్వదించి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మకు ఓట్లు వేసి, మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు బొక్క రాజు, బీఆర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షులు ఎలుక మేఘనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఎస్టీ సెల్ లచ్చానాయక్, చిర్రా సాయిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్, డిల్లీ శ్రీధర్, జైపాల్, బీఆర్ఎస్ నాయకులు శేరిగూడెం రాజు, శ్రీపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శంకర్, మహేం దర్, శ్రీధర్‌రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.



బీఎస్పీ రెండో విడత అసెంబ్లీ అభ్యర్థుల జాబితా విడుదల

నవతెలంగాణ-చేవెళ్ల



బీఎస్పీ రెండో విడత అసెంబ్లీ అభ్యర్థుల జాబితా సోమవారం విడుదల చేసింది. అందులో చేవెళ్ల నియోజకవర్గం ఎస్సీ అభ్యర్థిగా రాజమహేంద్ర వర్మ (రాజు)ను నియమించింది.

పేరు: రాజమహేంద్ర వర్మ (రాజు)
తండ్రి : వెంకటయ్య
పుట్టిన తేదీ: 01-06-1982
భార్య: శోభ (ఉద్యోగి ఆరోగ్య శాఖ)
పిల్లలు: ఇద్దరు
గ్రామం : చేవెళ్ల నియోజక వర్గంలోని మొయినాబాద్ మండల పరిధిలోని బకారం గ్రామం

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, R.R.DISTRICT, AT: L.B NAGAR
O.S.NO.81 OF 2019

Between:
G. Kavitha @ E. Kavitha ...Plaintiff
And
G. Gandaiah & Others ...Defendants

To
M/s.RRL Spaces Ventures Pvt Ltd., Rept by Mr. Y. Ashok, S/o. Y. Mallaiah, Aged about 44 Years, Occ: Business, R/o. H.No. 1-9-277/50, Lalitha Nagar, Adikmet, Hyderabad.

Please take notice that the Plaintiff have filed above present suit against you for Partition. The case is stands posted for your appearance on 01-11-2023 at 10-30 A.M before the Hon'ble Court. As such you are hereby required to appear either in person or through Advocate, failing which the matter will be decided as per law.

//BY ORDER//
Sd/-
Mungi Saraswathi Reddy,
Advocate
3-129, Kokapet Village, Gandipet Mandal, Ranga Reddy District.

PUBLIC NOTICE

The General public are hereby informed **(1) Sri Onkhar Nath S/o. Chhagana Nath aged about 39 years, Occ: business (2) Sri. Ram Nath S/o. Chhagan Nath aged about 28 years, Occ: business, both are R/o. Ward No: 7, Kherat, Nagaur, Rajasthan State - 341022** approached my client M/s. Shriram Finance Ltd., Himayathnagar Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 7519/2019, dated 3.7.2018, regd., by S.R.O., Shankarpally in their favour with my client towards secure the loan amount.

If any person/s or Financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that House bearing No: 2-99/1, on plot admeasuring 164 sq., yards, situated at Chanda Nagar village and gram panchayath, Moinabad Mandal, R.R. District & bounded by:
North :Land of M. Sanjeeva Kumar
South : Plot of Suresh Rathod
East : Land of Mangali Anthaiah and others
West : Janwada village Road

N.V.RAMANA MURTHY, ADVOCATE
1-2-215/15/2 DOMALGUDA, HYDERABAD.
PHONE : 9440142424

PUBLIC NOTICE

Date : 30-09-2023

The general public are hereby informed that my client, I, B. Raj Kumar S/o Late B. Rushi Kumar, Age about: 37 years, Occ: Driver R/o, 19-2-180/41 P. Narsa Reddy Colony, Zoo Park, Mochi colony, Bahadurpura, Hyd.

1. All that the House bearing Municipal No. 19-2-180/41, on plot No.41 in survey No.235/27 and 28, admeasuring 120sq.yards situated at Narsa reddy colony, Attapur, Rajendranagar, Rangareddy District, and Bounded By

2. All that the Land bearing Plot No. 522, Document No 958 of 2004 IN SY.No. 245, 246,247, admea suring 200.Sq.Yards, Equivalent to 166.6 s.q. mtrs, situated at Peddashapur and Gram panchayat, Shamshabad Mandal, R.R Dist., and Z.P.P. Shamshabad S.R.O. Through Pass Book No.757 issued by GEREEN CITY AVENUES PVT LTD, and bounded as follows by:

3. All that the Land bearing Plot No. 523, Document No 964 OF 2004 IN SY.No. 245, 246,247, admeasuring 200.Sq. Yards, Equivalent to 166.6 sq.mtrs, situated at Peddashapur Village and Gram Panchayat, Shamshabad Mandal, R.R Dist., and Z.P.P. Shamshabad S.R.O. Through Pass Book No.758 issued by GEREEN CITY AVENUES PVT LTD bounded as follows by Telangana State, and bounded as follows by:

Any person has the objections kindly inform within the 07 days from the publications date, after the said period or Registration, no right on over the said house property as per law.

G. BANDAIAH,
Advocate
#19-5-479/36/B, S.P. Nagar N.M.Guda, Kishan Bagh, Bahadurpura, Hyderabad.
Cell No.9949209434

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : IBRAHIMPATNAM
I.A.NO.174 OF 2023
IN
I.A.NO.544 OF 2022
IN
O.S.NO.738 OF 2011

BETWEEN:-
ABDUL SALAM (died per Lrs)
Zakiya Begum and others
.. PRO.PETITIONERS/ PLAINTIFF NOS. 2 TO 10
A N D
M.A.SHUKOOR
And others
.. RESPONDENTS/ DEFENDANTS

To
R-D1 M.A.SHUKOOR, S/o Abdul Waheed, Aged about 46 years, Occ: Agriculture
R-D2 KASIREDDY GOPAL REDDY, S/o Narayana Reddy, Aged about 45 years, Occ: Agriculture
R-D3 KUNA YADAIAH, S/o Sathaiah, Aged about 46 years, Occ: Agriculture
R-D4 DOMA SATYANARAYANA REDDY, S/o Raghunathan, Aged about years, Occ: Agriculture
R-D5 SALEH BIN ABDULLAH MAKARAM, S/o Abdullah, Aged about 45 years, Occ: Agriculture
R-D6 MOHD.BIN SAYEED BOHDEL, S/o Sayeed Bohdel, Aged about 73 years, Occ: Business,
R-D7 HUSSAIN BIN SAYEED BOHDEL, S/o Sayed Bohdel, Aged about 35 years, Occ: Business.
R-D8 NASER BIN MOHD.BOHDEL S/o Mohd.Bohdel, Aged about 36 years, Occ: Business
All are R/o Maheshwaram Mandal, Ranga Reddy District

NOTICE

The Petitioners/Plaintiffs had filed the above I.A. under Order 22 Rule 3, R/w Section 151 CPC, R/w Sec.28 CRP seeking to brought Proposed Petitioners as Petitioners/Plaintiff Nos.2 to 10 on record being the legal heirs of deceased Plaintiff along with consequential amendments in the above case. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above I.A. and the matter is posted to 08.11.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M.A.AZMI,
SHAIK MOHAMMED HUSSAIN,
Advocates,
Flat No.502, Devi Home Apartment, Behind Cha Cha Nehru Park, Masab Tank, Hyderabad – 500 028. Cell: 9985510867

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : IBRAHIMPATNAM
I.A.NO.173 OF 2023
IN
I.A.NO.736 OF 2022
IN
O.S.NO.738 OF 2011

BETWEEN:-
ABDUL SALAM (died per Lrs)
Zakiya Begum and others
.. PRO.PETITIONERS/ PLAINTIFF NOS. 2 TO 10
A N D
M.A.SHUKOOR
And others
.. RESPONDENTS/ DEFENDANTS

To
R-D1 M.A.SHUKOOR, S/o Abdul Waheed, Aged about 46 years, Occ: Agriculture
R-D2 KASIREDDY GOPAL REDDY, S/o Narayana Reddy, Aged about 45 years, Occ: Agriculture
R-D3 KUNA YADAIAH, S/o Sathaiah, Aged about 46 years, Occ: Agriculture
R-D4 DOMA SATYANARAYANA REDDY, S/o Raghunathan, Aged about years, Occ: Agriculture
R-D5 SALEH BIN ABDULLAH MAKARAM, S/o Abdullah, Aged about 45 years, Occ: Agriculture
R-D6 MOHD.BIN SAYEED BOHDEL, S/o Sayeed Bohdel, Aged about 73 years, Occ: Business,
R-D7 HUSSAIN BIN SAYEED BOHDEL, S/o Sayed Bohdel, Aged about 35 years, Occ: Business.
R-D8 NASER BIN MOHD.BOHDEL S/o Mohd.Bohdel, Aged about 36 years, Occ: Business
All are R/o Maheshwaram Mandal, Ranga Reddy District

NOTICE

The Petitioners/Plaintiffs had filed the above I.A. under Order 22 Rule 3, R/w Section 151 CPC, R/w Sec.28 CRP seeking to brought Proposed Petitioners as Petitioners / Plaintiff Nos.2 to 10 on record being the legal heirs of deceased Plaintiff along with consequential amendments in the above case. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above I.A. and the matter is posted to **08.11.2023 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M.A.AZMI,
SHAIK MOHAMMED HUSSAIN,
Advocates,
Flat No.502, Devi Home Apartment, Behind Cha Cha Nehru Park, Masab Tank, Hyderabad – 500 028. Cell: 9985510867

నవతెలంగాణ
రంగారెడ్డి
మంగళవారం | అక్టోబర్ 31 2023 | www.navatelangana.com

అక్రమంగా మద్యం తరలిస్తున్న 16 మంది అరెస్టు

సీఐ వీణారెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మహేశ్వరం ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్టు సీఐ వీణారెడ్డి తెలిపారు. సోమవారం మహేశ్వరం ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలో 11 కేసులు నమోదు చేసి, 16 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 5 లీటర్ల నాటు సారా, 1440 లీటర్ల బెల్లం పానకం, 243 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

నిరుపేదలకు అండగా బీఎన్.రెడ్డి ట్రస్టు



నవతెలంగాణ-యాచారం

నిరుపేద కుటుంబాలకు అండగా నిలబ డటమే బీఎన్.రెడ్డి ట్రస్టు లక్ష్యమని చైర్మన్ బిల్ల కంటే శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన బైండ్ల శ్రీహరి మనవడు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఎన్.రెడ్డి ట్రస్టు చైర్మన్ ఆ పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడి, ఆస్పత్రి వైద్య ఖర్చులకు కావాల్సిన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో వార్డు సభ్యులు మేకం శంకర్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

లింగంపల్లి సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

- హస్తం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలి
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం
- కాంగ్రెస్ అభ్యర్థిక మల్‌రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగం గ్రామ సర్పంచ్ పెర్క వినోద మూర్తి, టీడీపీ నాయకులు, నవజ్యోతి యూత్ సభ్యులు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఓటరు హస్తం గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ భూపతి గళ్ళ మహిపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల శివుడు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, లింగంపల్లి ఎంపీటీసీ పల్లాటి జయనందము తదితరులు పాల్గొన్నారు.

బీఫాం వచ్చే వరకూ నా పోరాటం ఆగదు

- బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి
- కాంగ్రెస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం
- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు
- చిగురింత వెంటే మేమూ ఉంటాం : కార్యకర్తలు



మాట్లాడుతున్న బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ బీఫాం ఇచ్చేవరకూ నా పోరాటం ఆగదని బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నం 'సింహారెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు మండల అందుగుల సత్యనారాయణ కల్యాణ మండ పంలో కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ నాయకులు తమకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ బీఫామ్ టికెట్ రాకుండా అడ్డుకుని అవమానం పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నేండ్ల నుంచి కాంగ్రెస్ అభివృద్ధికి నిరం తరం కృషి చేశానని వెల్లడించారు. హై కమాండ్ తమకు మహేశ్వరం నియోజవర్గం టికెట్ ఇస్తామని హామీనిచ్చారని 24 గంటలపాటు విరామం లేకుండా కార్యకర్తలు అభిమానులతో కలిసి ప్రచారం నిర్వ హించామన్నారు. ప్రజల తమ వైపే ఉన్నారని, ప్రజలే తనకు బలమన్నారు. కాంగ్రెస్‌లో కొంతమంది పెద్దలు గిట్టని వారు తమకు టిక్కెట్టు రాకుండా చేశారని ఆరోపించారు. సర్వేల ప్రకారం ప్రజల మద్దతు తమకే ఉందన్నారు. కాంగ్రెస్ టికెట్ ఎవరికీ ఇచ్చినా పార్టీ కోసం పని చేస్తామని గతంలోనే తెలిపానని స్పష్టం చేశారు. తనకు బీఫామ్ ఇచ్చేవరకూ పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కపాటి పాండు రంగారెడ్డి, నాయకులు అందుగుల సత్యనారాయణ, కందుకూరు సహకార సంఘం మాజీ చైర్మన్ సరికొండ మల్లేష్, నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు వెంకటేష్ గౌడ్, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అఫ్జల్‌బేగ్, సీనియర్ నాయకులు రాణా ప్రతాప్‌రెడ్డి, మీడియా విభాగం అధ్యక్షులు సిద్దేశ్వర్‌గౌడ్, నాయ కులు వత్తుల నారాయణ, పాండురంగారెడ్డి, నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మండలంలోని పల్ల హలో శంకర్‌పల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి జ్యోతి భీంభరత్ ఇంటింటికీ వెళ్లి, కాంగ్రెస్‌కే ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి, అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎజాస్, మండల మైనార్టీల అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని ఆశీర్వదించండి

- నన్ను భారీ మెజార్టీతో గెలిపించండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య





నవతెలంగాణ-శంకర్‌పల్లి

'అభివృద్ధి చేశాను నన్ను మరోసారి ఆశీర్వదించండి అని బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం చేవెళ్ల నియోజకవర్గంలో శంకర్‌పల్లి మండలం పిల్లిగుండ్ల, మహారాజ్ పేట్, గోపులరం, దొంతన్‌పల్లీ, గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నేతలు 70 ఏండ్లుగా మాయ మాటలు చెబుతూ అధికారంలో కొనసాగారని, కానీ ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చలేదని విమర్శించారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలిస్తూ, మోసగించడమే వారి లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏలాంటి షరతులు లేకుండానే అర్హులకు రుణాలు అందించడమే కాకుండా, అర్హులందరికీ వర్తింపజేసే విధంగా కృషి చేస్తుం దన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలంతా కేసీఆర్‌కు బాసటగా నిలిచారని, రాబోయే ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితవర్గాల అభ్యున్నతి కోసం దళితబంధు లాంటి పథకం అమలు చేసి అభివృద్ధి పరిచారన్నారు. రక రకాల వ్యాపారాలు ప్రారంభించి పది మందికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుంటే ప్రోత్సహించాల్సింది పోయి..తమ స్వలాభం కోసం లేనిపోని..పసలేని విమర్శలు చేయ డమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు కేవలం పదవుల కోసం పాకులాడుతున్నారు తప్ప, ప్రజా క్షేమాన్ని కాదన్నారు. 50 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్ముతారని ఎమ్మెల్యే యాదయ్య ప్రశ్నించారు. వాస్తావాలు చెప్పే వారి మాటలు మాత్రమే ప్రజలు విశ్వసిస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లిగుండ్ల సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, గోపులారం సర్పంచ్ పొడవు శ్రీనివాస్, మహారాజ్‌పేట్ సర్పంచ్ దోసాడ నరసింహారెడ్డి, దొంతంపల్లి సర్పంచ్ అశ్విని సుధాకర్, పార్టీ మండలాధ్యక్షులు గోపాల్ మిర్జాగూ మిర్జా గూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పాపారావు, కురుమ వెంకటేష్, పిల్లిగుండ్ల నాయకులు కాంతిరెడ్డి, నాయకులు సత్య నారాయణరెడ్డి, సామయ్య, బాస్‌పల్లి రాజు, జోగు నరసింహ, పొద్దుటూరు వెంకటరెడ్డి, పొద్దుటూరు సర్పంచ్ నర్సింహారెడ్డి, పొద్దుటూరు గోవర్ధన్ రెడ్డి, కొత్తపల్లి సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు




నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్‌రెడ్డి మండల అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, ప్రకాష్ గుప్తా ఆధ్వర్యంలో సోమవారం పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమ క్షంలో చేరారు. సింగపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రామ చందర్, బీఆర్ఎస్‌కు చెందిన శ్రీశైలం యాదవ్, ఫతేపురం చెందిన రాజశేఖర్ రెడ్డి, సంజీవ , నర్సింలు కాంగ్రెస్‌లో చేరారు. వారితోపాటు నాయకులు పెద్ద ఎత్తున చేరారు.

దశలవారిగా అభివృద్ధి పనులు

- ఇన్‌చార్జి ఎంపీపీ సునితాఅంధ్యానాయర్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్

నవతెలంగాణ-మహేశ్వరం

దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇన్ చార్జి ఎంపీపీ సునితా అంధ్యానాయర్ అన్నారు. సోమ వారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు ప్రజా సమస్యలపై ప్రస్తావించారు. ఈ సందర్భంగా సునితా ఆంధ్యానాయక్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు, అధి కారులు సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కా రానికి కృషి చేద్దామన్నారు. సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేప ట్టాలని ఆదేశించారు. దళిత బంధు, డబుల్ బెడ్రూం, గృహలక్ష్మి వంటి పథకాలకు అధికారులు సమాచారం అందించడం లేదని బీజేపీ సర్పంచ్లు, ఎంపీటీసీలు సమావేశం దృష్టికి తీసుకొచ్చి సభ నుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ చైర్మెన్ మంచె పాండు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ సురసాని సురేందర్‌రెడ్డి, ఎంపీడీవో నర్సింహులు, డిప్యూటీ తహసీల్దార్ నవత, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్లీ, సర్పంచ్‌లు కంది అరుణరమేశ్, స్లీవారెడ్డి, సాలిపిరానాయక్, మంద కవిత కుమార్, శివిరాజునాయక్, బండారు లావణ్య లింగం, చంద్రయ్య గౌడ్, బుగ్గని శంకర్, మనోహర్, రఘుపతిగౌడ్, కాసుల సురేశ్, ఎంపీటీసీలు హనుమగల్ల చంద్రయ్య, తొంట స్వప్న రవీందర్, కుండె వెంకటేశ్, సుదర్శన్ యాదవ్, సువర్ణ రాంరెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

'ఓటు హక్కు నమోదుకు నేడే ఆఖరు'



నవతెలంగాణ-దోమ

18 ఏండ్లు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి నేడు మంగళ వారం ఆఖరు తేదీని తహసీల్దార్ పురుషోత్తం సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ అవకాశాన్ని మం డలంలోని యువతీ యువకులు సద్వి నియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

కొడంగల్ బీఎస్పీ అభ్యర్థిగా నర్మద కిష్టప్ప

2వ లిస్టులో పేరు ఖరారు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ బీఎస్పీ అభ్యర్థిగా కొడంగల్ మండలం అంగడి రైచూర్‌కు చెందిన నర్మద కిష్టప్పను బీఎస్పీ పార్టీ సోమవారం 2వ జాబిత విడుదల చేసిన నర్మద కిష్టప్పకు అవకాశం కల్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్య తలు చేపడుతూ పార్టీ కార్యక్రమాలను చురుగ్గా కొనసాగించడంతో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆమెను అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో నర్మద కిష్టప్ప అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జోరుగా ఇసుక దందా

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇసుక మాఫియా
- అనుమతులు లేకుండా పట్టపగలే ఇసుక సరఫరా
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీసు సిబ్బంది



నవతెలంగాణ-తాండూర్ రూరల్

రాను రాను ఇసుక మాఫియా దుండగులు రెచ్చిపోతున్నారు. ఎలాంటి అనుమతులూ లేకుండా పట్టపగలే ఇసుక సరఫరా చేస్తున్నారు ప్రభుత్వం మద్దతు తీసుకొని ఇసుక సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆరు నెలల క్రితం.రూ 600 వందలకు ఒక ట్రాక్టర్‌కు సరిపడే క్యూబిక్ మీటర్లకు అనుమతి ఇచ్చే సదుపాయం కల్పించారు అయినా మూడు కాయలు ఆరు పువ్వుల్లా నిత్యం అనుమతి లేకుండా తాండూరు నియోజకవర్గంలోని తాండూ ర్, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, మండలాల లోని పలు గ్రామాల్లో ఈ దందా కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం ఎన్నికల నియమ నిబంధనలు అమల్లో ఉన్నందున రెవెన్యూ పోలీస్ సిబ్బంది కాస్త చూసీచూడనట్టు వివరించడంతో ఇసుక మాఫియా దానిని అదునుగా చూసుకొని అనుమతులు లేకు న్నా అలవాటు పడ్డవారమేనంటూ వ్యవహరిస్తూ నిత్యం వందల సంఖ్యలో అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. అనుమతులు లేకుండా ఓవర్ స్పీడ్‌తో ట్రాక్టర్లను తీసుకెళ్తున్న సమయంలో ఎవ రికైనా ప్రమాదం జరిగే అవకాశముందని 4 నెలల క్రి తం పాత తాండూర్‌లో ఓ వ్యక్తి ట్రాక్టర్ నెమ్మదిగా వెళ్లాలని అడిగినందుకే ఆయనపై దాడి చేశారు ఇలాంటి ఘటనలు జరుగుతున్నాగాని రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఇసుక మాఫియా నివారణలో విఫలమై పోతున్నారని చెప్పవచ్చు. ఇప్పటికైనా ఈ మాఫియాపై ప్రత్యేక నిఘా ఉంచి ఇసుక దోపిడిని అరికట్టే విధంగా రెవెన్యూ పోలీసు సిబ్బంది నిరం తరం నిఘా పెంచి అరికట్టాలని వివిధ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. ఈ తంతు ఎక్కడో కాదు తాండూరు నియోజకవర్గంలోని తాండూర్ మండ లం కాగ్ననది నుండి ఖాజాపూర్ గోనూరు, వీరుశెట్టి పల్లి, బిజ్వార్, పెద్దేముల్ మండలం, రేగొండి, మన్సన్‌పల్లి, యాలాల మండలం, కోకట్, యాలాల, విశ్వనాథ్‌పూర్, నాగసారం, బషీరాబాద్ మండలం. బషీరాబాద్, కార్గిరియా, జీవన్గి తదితర గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత పోలీసు రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఇసుక తవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయి కాగ్న నది ఎండిపోతుందన్నారు. మరోవైపు ప్రభుత్వం నీటి నిలువ కోసం కోట్ల రూపాయలతో చెక్‌డాం మంజూరు చేసిన ఇసుక తవ్వడం వల్ల నీ రు నిలువగా కోట్ల రూపాయల వృథా అవుతావని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి నిల్వతోనే మొనగాడా అంటూ రైతుల కోసం నీటి నిల్వ ఉంచి పంటలు చేసుకొని బతికేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలతో చెక్ డ్యాంలు నిర్మిస్తున్న ఇసుక మాఫియా రోజురోజుకూ రెచ్చిపోవడంతో రైతుల కల నెరవేరేటట్టు లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక చొరవ తీసుకొని అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని వివిధ గ్రామాల రైతులు ప్రజ లు కోరుతున్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే ట్రాక్టర్లు సీజ్ చేస్తాం



తాండూరు రూరల్ పరిధి లోని తాండూ రు బషీరాబాద్, యా లాల, పెద్దేముల్, మం డలాలకు చెందిన వా రు ఎవరైనా సరే అక్ర మ ఇసుక రవాణా చేస్తే వారి ట్రాక్టర్ సీజ్ చేస్తా మన్నారు. ఇసుక అవసరమైతే సంబంధిత తహ సీల్దార్ల వద్దకు వెళ్లి తప్పని సరిగా అనుమతి తీ సుకొని ఇసుక తీసుకు వెళ్లాలన్నారు. ఇష్టాను సా రంగా ఇసుక తరలిస్తే వాహనం సీజ్ చేసి డ్రైవర్, ఓనర్లపైన కేసులు నమోదు చేస్తామన్నారు.

సీఐ రాంబాబు, తాండూర్ రూరల్

ఆలయాభివృద్ధికి నిరంతరం కృషి



- ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్

నవతెలంగాణ-కుల్కచర్ల

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ అభివృద్ధికి కృషి చేస్తామని మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నవతెలంగాణ విలేకరి కల కొండ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తన నివా సంలో ఆలయ నిర్వాహకులకు రూ.11 వేలు విరాళం అందించారు. ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ దైవచింతన ఏర్పరుచుకోవాలన్నారు. కార్య క్రమంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు రవిచందర్, చందు, వినోద్, ఈశ్వరయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మొగిలిగుండ్ల గ్రామస్తులు



నవతెలంగాణ-మర్పల్లి

మండలం మొగిలిగుండ్ల గ్రామానికి చెందిన ఆయాపార్టీలకు చెందిన 30 మంది నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. మొగిలిగుండ్లకు చెందిన బోయిన యాద గిరి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాం గ్రెస్ అధ్యక్షులు యు రవీందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు రఫీయోద్దీన్, పార్టీ గ్రామాధ్యక్షులు మాజీ సర్పంచ్ వీరేశం, నర్సింలు, నాయకులు రాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే



- టీపీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్
- కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌కు సంపూర్ణ సహకారం

నవతెలంగాణ-శంషాబాద్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజ కవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్ అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్‌కు రాజేంద్రనగర్ టికెట్ కేటాయించడం పట్ల స్వాగతం తెలుపుతు సోమవారం శంషాబాద్‌లో కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ..అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కష్టపడి ఉంటామని ప్రకటించారు. మూడు పర్యాయాలుగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అధికా రానికి దూరంగా ఉందన్నారు. పార్టీ నిర్ణయం అంతి మం అని ఎవరి అభ్యర్థిత్వాన్ని ప్రకటించినా దానికి సంపూర్ణంగా మద్దతిచ్చి గెలిపించుకుం టామని గతంలో అనేక సందర్భాల్లో శంషాబాద్‌లో కాంగ్రెస్ ప్రకటించిందని గుర్తుచేశారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలన అన్ని రంగాల్లో విఫలం చెంది భూ కబ్జాలు పెరిగాయన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ ప్రకటిం చిన 6 గ్యారంటీలు ప్రజల్లోకి కార్యకర్తలు చురుగ్గా తీసుకపో వాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, కోటేశ్వర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, మైలారం సులోచన, రమేష్, శ్రీధర్ యాదవ్, అక్రమ్, మహమ్మద్ గని, శంషుద్దీన్, భాస్కర్ రెడ్డి , శ్రీధర్, బొబ్బిలి శేఖర్, నర్సింగరావు, శేఖర్ గుప్తా, గొంటి ప్రవీణ్, టైగర్ కృష్ణ, చందు యాదవ్, మణి కంఠ, కులకర్ణి, ప్రభాకర్ యాదవ్, ఫక్రుద్దీన్, అంజయ్య, రవి నాయక్, జహంగీర్ భాష, రియాజ్, ఇమ్రాన్, ఇలియాస్ మహమ్మద్ రఫీ, జావేద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రయ్య



నవతెలంగాణ-పరిగి

హైదరాబాద్‌లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రయ్య వారి అనుచరు లతో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా చంద్రయ్యకు కండువా కప్పి పార్టీలోకి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కార్య క్రమంలో సుభాష్ యాదవ్, వెంకట్ రెడ్డి, కుడుముల యాదయ్య, గనే మోని శ్రీనివాస్, భానుచందర్, గొల్ల మల్లేష్, మాజీ ఎంపీటీసీ బాల్ రాజు, నర్సిరెడ్డి, నాగయ్య, చిన్నయ్య, మానాయ, రాంచందర్, యాసుఫ్ పాషా, అజ్మత్, జమీ ల్, అసద్, అజ్మీర్, సుల్తాను, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



- చిట్లపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి
- బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు గోడల రాంరెడ్డి
- పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మండలంలోని చిట్లపల్లి బీఆర్ఎస్ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు గోడల రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మురారి వశిష్టలు ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ ఆధ్వర్యంలో పీసీసీ రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారు మాట్లాడుతూ..బీఆర్ఎస్‌లో నాయకులకు, కార్యకర్తలకు సరైన గుర్తింపు లేకపోవడంతో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, రాజునాయక్ తదితరులున్నారు.

'గుండాల్‌లో పోలింగ్ కేంద్రం పరిశీలన'



నవతెలంగాణ-దోమ

పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ ఘటన జరగకుండా కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని పరిగి సీఐ వెంకట రామయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుండాల్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలను దోమ ఎస్ఐ రవిగౌడ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గుండాల్‌లోని పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించి కనీస వసతులు సక్రమంగ ఉన్నాయా లేదా అనేది గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని గ్రామస్తులకు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బసప్ప, నాయకులు జగత్ రెడ్డి, దేశ్య నాయక్, రామచంద రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

'బుక్క వేణుగోపాల్‌కు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి'



నవతెలంగాణ-శంషాబాద్

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు శంషాబాద్ మండలానికి చెందిన బుక్క వేణు గోపాల్‌కు బీజేపీ రాజేంద్రనగర్‌నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కనక మామిడి కిట్టు ముదిరాజ్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. సోమవారం ఆయన శంషాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బుక్క వేణుగోపాల్ 25 ఏండ్లుగా రాజకీయ రంగంలో ఉంటూ ప్రజా ప్రతినిధిగా గతంలో పార్టీ మండలాధ్యక్ష పదవితో పాటు వివిధ హోదాలలో పని చేసిన అనుభవం ఉందన్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ కార్యకర్తలకు ప్రజలకు భరోసా ఇస్తూ ముందుకు వెళ్తున్న నాయకుడని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధినాయకత్వం బీసీల పక్షాన గొంతు నిలుపుతూ బీసీ ముఖ్యమంత్రి చేస్తామని జాతీయ నేతలు ప్రకటించడాన్ని సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో బీసీ నేతలు ఇప్పటివరకు ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల ప్రాధాన్యత, బీసీ ఎజెండాతో ముందుకు వస్తు న్న బీజేపీ అధిష్టానం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బుక్క వేణుగోపాలకు టికెట్ ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం అత్యధికంగా ఉన్నందున ఇతర పార్టీ లు కూడా బీసీలకే టికెట్ ఇచ్చాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలతో పార్టీ నాయకులతో, రాష్ట్ర నాయకత్వంతో సత్సంబంధాలను కొనసాగిస్తూ ప్రజలను పార్టీకి అంకితమయ్యేలా నిరంతరం ఆయన కృషి చేస్తున్నారన్నారు. ఆయన కృషి వల్ల శంషాబాద్ మండలంతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ బలం పెరి గిందన్నారు. పార్టీ అభివృద్ధికి కృషిచేసిన ఆయనకు టికెట్ కేటాయిస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. తనలాంటి అనేకమంది ఆయన అభ్యర్థిత్వాన్ని కోరుతున్నారని తెలిపారు. శంషాబాద్ మండలం నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఈ ప్రాంతం ఓట్లతో పాటు నియోజకవర్గంలో బీజేపీ గెలుపు సునాయాసం అవుతుందన్నారు. అధిష్టానం ఆలోచించి ఆయనకే టికెట్ ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు.

మంచి చేశావు..మళ్లీ గెలుస్తావు

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులను కలిసిన ఎమ్మెల్యే 'పైలెట్'
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్య

నవతెలంగాణ-తాండూరు

మంచి చేశావు..మళ్లీ గెలుస్తావు అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్య అన్నారు. తాండూరు రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంటుంది. తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య వెల్లడించారు. తాండూరులో బీసీల మద్దతు పైలెట్‌కే ఉంటుందని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో క్రిష్ణయ్యతో రోహిత్ రెడ్డి భేటీ అయ్యారు. తాండూరు నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చేసిన కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుత ఎన్నికల్లో మద్దతు అందించాలని ఆర్.క్రిష్ణయ్యను రోహిత్ రెడ్డి కోరారు. వెంటనే స్పందించిన ఆయన తాండూరులో బీసీల మద్దతు రోహిత్ రెడ్డికి ఉంటుందని తెలిపారు. మంచి చేసిండు..మళ్లీ గెలుస్తావు అంటూ రోహిత్ రెడ్డిని దీవించారు. తాండూరులో బీసీలతో సభ పెట్టండి.. ప్రచారానికి వస్తానని ఆర్.క్రిష్ణయ్య సూచించారు. తాండూరు నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో బీసీ ఓటర్లు ఉన్నారు. తాజా పరిణామాలతో బీసీల ఓటు



బ్యాంకు బీఆర్ఎస్‌కు కలిసి వచ్చే అవకాశం ఉంది.

అభివృద్ధికి పట్టం కట్టండి



- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సతీమణి కొప్పుల ప్రతిమారెడ్డి

నవతెలంగాణ-పరిగి

అభివృద్ధికి పట్టం కట్టండి అని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సతీమణి కొప్పుల ప్రతిమారెడ్డి అన్నారు. సోమవారం పరిగి పట్టణ కేంద్రంలోని 1వ వార్డు మల్లెమోని గూడలో కౌన్సిలర్ వాసియ తబ్బసుమ్ మౌలానతో కలిసి ఆమె ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. 70 ఏండ్లలో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ 10 ఏండ్లు చేసి చూయించాడన్నారు. ప్రతి గడపకు ఏదో రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని



తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందుతున్నాయని తెలిపారు. మరోసారి ఆదరించి ఆశీర్వదించండి అని కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల మహేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి'



- కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-దోమ

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే టీఆర్ఆర్ సతీమణి ఉమారామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మల్లేపల్లిలో బీఆర్ఎస్ నుండి పీఎసీఎస్ డైరెక్టర్ దొడ్ల సాయమ్మ, టీఆర్ఎస్ మాజీ మండల బీసీసెల్ ఉపాధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, మల్లెపల్లి తండా నుంచి ఇస్లావత్ శ్రీనునాయక్, హన్యనాయక్, వారి బృందం 40 మందికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే టీఆర్ఆర్ సతీమణి ఉమారామ్మోహన్ రెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు నాయక్, మండల జనరల్ సెక్రటరీ శాంత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాస్నం, దేవనూర్, గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటికీ ప్రచారం





- ఓటు అభ్యర్థించే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది
- తాండూర్ ఎమ్మెల్యే తల్లి, వికారాబాద్ జడ్పీటీసీ సభ్యులు ప్రమోదినీ దేవి
- తాండూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్

నవతెలంగాణ-యాలాల

తాండూర్ నియోజకవర్గంలో ప్రతి మారుమూల తండా, గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటికి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సోమవారం యాలాల మండలంలో ఇంటింటికీ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే తల్లి, జడ్పీటీసీ సభ్యులు ప్రమోదినిదేవి రాస్నం గ్రామంలో మొదటి రోజు ప్రచారాన్ని తాండూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్ , కోఆప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, సీనియర్ నాయకులు పట్లోళ్ల మల్లారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అందిన అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలను తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా రోహిత్ రెడ్డి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. దేవనూర్ ,నాగసమందర్, అన్నసాగర్, గ్రామాలలో కూడా ఇంటింటికి బీఆర్ఎస్ ప్రచారణ చేశారు. కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు సిద్రాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బోయిన సాయిలు, రవి గౌడ్, యువ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో పూజిత జగదీశ్వర్ గౌడ్



నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్‌కు సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. గంగారాం గ్రామంలో కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ట్ శ్రేణులు, నాయకులు, కార్య కర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. నాయకులు శేఖర్ ముదిరాజ్, రవి కుమార్, రాజు ముదిరాజ్, యుగేందర్, శ్రీనివాస్, దొంతి రాజు, బిమమ్మా, సుమలత, శివుని, శిరీష తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్‌ఎస్‌దే అధికారం





- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
- ఆమనగల్‌లో జైపాల్ యాదవ్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి, సంకటోనిపల్లి, బీసీ కాలనీలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోలి శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ అండగా నిలుస్తున్నారని చెప్పారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నం పెట్టే ఆదర్శవంతమైన రాష్ట్రంగా అవతరించిందని గుర్తుచేశారు. ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్, రైతు బీమా, రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు తదితర సంక్షేమ పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల వారికి అందుతున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ లో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గోలి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తోట గిరి యాదవ్, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, ఏఎంసీ డైరెక్టర్ సురమళ్ల సుభాష్, సైదుల్ గౌడ్, కొమ్ము ప్రసాద్, చలిచీమల సతీష్, వడ్డెమోని శివకుమార్, కాలే విక్రమ్, వస్పుల రంజిత్, శ్రీరాం, ఈర్లపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



రాంనుంతల గ్రామంలో జైపాల్ యాదవ్ ఇంటింటి ప్రచారం

మండలంలోని రాంనుంతల గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్నారని చెప్పారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరిచి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. సర్పంచ్ వడ్యావత్ సోనా శ్రీను నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సరిత పంతు నాయక్, దోనాదుల కుమార్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, బీఆర్ఎస్ అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, నేనావత్ పత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- మల్లాపూర్ తండాలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్

నవతెలంగాణ-కొత్తూరు



షాద్‌నగర్ శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన మల్లాపూర్ తండాలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయన ఓటర్లను కలుస్తూ బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు నిరుపేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పథకాల వివరాలను ఆయన ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. సుమారు 4500 కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వైపు చూస్తున్నారని గెలుపు లాంఛనమేనని అన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ తాండ పార్టీ ప్రెసిడెంట్ లోబ్యానాయక్, చందర్ నాయక్, పీర్య ప్రవీణ్, రఘు, సంతోష్, సభావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

- ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-కొత్తూరు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మల్లాపూర్, మల్లాపూర్ తాండ, గూడూరు, మక్తగూడ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లాపూర్‌లో స్థానిక సర్పంచ్ చిర్ర సాయిలు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు చెందిన మోడీ దర్శన్, దయ్యాల మల్లేష్‌లతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ప్రతాప్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు నిరుపేదలను పట్టించుకున్న పాపాన పోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నిరుపేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తోనే అసలైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు 500 రూపాయలకు సిలిండర్, ప్రతినెల 2500 చొప్పున అందిస్తామని అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఆరోగ్యశ్రీ పథకాన్ని తిరిగి అమల్లోకి తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కొత్తూరు మాజీ సర్పంచ్ జండాగూడం సుదర్శన్ గౌడ్, బాల్ శివారెడ్డి, దయానంద్ గుప్తా, రాందాస్ నాయక్, అంబటి ప్రభాకర్, వడ్డే శేఖర్, దంగు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మె సత్తయ్య, ఎర్రోళ్ల జగన్, ఆంగోత్ శ్రీనివాస్ నాయక్, హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్‌లో పోలీసుల కవాతు

నవతెలంగాణ-ఆమనగల్





ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆమనగల్‌తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని గుర్రం గుట్ట, నుచ్చుగుట్ట తాండా, ఎర్రబిక్యా తాండాలో కవాతు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఎస్ఐ బాల్‌రామ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు సీఆర్పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

కల్వకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం







- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ఇంటింటి ప్రచారం
- ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్‌దే

నవతెలంగాణ-తలకొండపల్లి

కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, మరోసారి నియోజకవర్గ ప్రజలు కేసీఆర్, తనను గెలిపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కోరారు. సీఎం కేసీఆర్ అంటేనే ప్రజలకు నమ్మకమని అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని ఎడవెల్లి, చుక్కాపూర్ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్నికల ఇన్‌చార్జి గోలి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస యాదవ్, ఆమనగల్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కిష్టమ్మ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారం సమయంలో నాయకుల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు, హారతులతో స్వాగతం పలికారు. అనంతరం చుక్కాపూర్‌లో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్ర అభివృద్ధికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. 60 ఏండ్ల కాలంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. సంక్షేమ ఫాలాలు ఇంటింటికి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసినట్టు తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ ప్రకటించిన పథకాలను అమలు చేస్తామని తెలిపారు. అనంతరం ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ ఇన్‌చార్జి గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని 9 ఏండ్లలో కేసీఆర్ అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులే ఆయన గెలుపునకు బాటలు వేస్తాయన్నారు. అనంతరం జడ్పీటీసీ వెకంటేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కరెంటు కష్టాలు మొదలు అవుతాయని తెలిపారు. వివిధ గ్రామాల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సి పాలిటీ చైర్మన్ ఎడ్మ సత్యం,ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, స్థానిక సర్పంచ్ కిష్టమ్మ, సర్పంచులు అలివేలు జిర్యానాయక్, రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, రమేష్, ధరణి శివశం కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు యాదయ్య, ఆలయ కమిటీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు యాదయ్య, శేఖర్ యాదవ్, రమేష్ నాయక్, శ్రీశైలం, శేఖర్, ఆంజనేయులు, కిరణ్, అఖిల్, కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



సహకార సంఘాల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆమనగల్



డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్ కడ్తాల్ మండలాల పీఏసీఎస్ చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్ పట్టణ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్న 6 ప్రాథమిక సహకార సంఘాల ఆత్మీయ సమ్మేళనం సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా ఆయా సంఘాల సభ్యులు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ మద్దతుగా ఉంటామని ప్రకటించారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భవనం నుంచి దిగుతుండగా కార్మికుడు మృతి



నవతెలంగాణ-గండిపేట్

భవనంపై నుండి దిగుతుండగా జారి కింద పడి ఓ కార్మికుడు మృతిచెందిన ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన కార్మికుడు (45) కోకాపేట్‌లోని ఓ ప్రయివేటు అపార్టుమెంటులో కూలీ పనిచేస్తున్నాడు. భవనం నుంచి కిందకు వస్తుండగా కాలు జారీ కింద పడ్డాడు. తలకు తీవ్రంగా గాయాలు కావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు తెలిపారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



బోగస్ ఓట్లను తొలగించాలని వినతి పత్రం

నవతెలంగాణ-కేశంపేట

కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో అధికారుల నిర్లక్ష్యంతో నమోదు చేసిన బోగస్ ఓట్లను వెంటనే తొలగించాలని బీఎస్పీ నాయకులు,కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ ఆజం అలీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకునూరు గ్రామంలో సుమారుగా 189 బోగస్ ఓట్లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో రేషన్ కార్డు, ఇల్లు లేకుండా వేరే ప్రాంతంలో దశాబ్దాలుగా స్థిర పడ్డవాళ్లను కేవలం రాజకీయ స్వలాభం కోసం దొంగ చాటుగా ఓట్లు చేర్పించారని అన్నారు. బయన్నగడ్డ తాండకు సంబంధించి దాదాపు 30కి పైగ బోగస్ వోట్లు నమోదు చేసినట్లు వివరించారు. బీఎల్ఓల నిర్లక్ష్యం,గత వీఆర్ఓల ప్రోద్భలంతోనే ఇదంతా జరిగిందని వారు ఆరోపించారు. తక్షణమే గ్రామంలో నమోదైన బోగస్ ఓట్ల విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ షాద్‌నగర్ కోశాధికారి గోపని భీమయ్య, కేశంపేట మండల అధ్యక్షులు సొంటె శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అల్లం హన్మంత్‌రెడ్డి, కోదూరు శ్రీశైలం, తైద పర్వతాలు, తులసి రాములు తదితరులు పాల్గొన్నారు.



అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించాలి

కార్పొరేషన్ అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-గండిపేట్

అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉండాలని కమిషనర్ బి. శరత్ చంద్ర అన్నారు. సోమవారం బండ్లగూడ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల పూర్తి అయ్యే వరకు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటేషన్, ఆర్‌పీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చేరికలతో పుంజుకుంటున్న కాంగ్రెస్





కసిరెడ్డి, బాలాజీసింగ్‌ల నేతృత్వంలో పెరుగుతున్న వలసలు

నవతెలంగాణ-ఆమనగల్



వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధుల చేరికలతో కాంగ్రెస్ పుంజుకుంటుంది. కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్ తదితరుల నేతృత్వంలో పార్టీలో నిత్యం వలసల పరంపర కొనసాగుతుంది. బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాటి నుంచి నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ఆయన అభిమానులు, బీఆర్ఎస్ అసంతృప్త నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులతో పాటు మాజీ ప్రముఖులు కసిరెడ్డికి మద్దతుగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం వెల్దండ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డితో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు మహిళా సభ్యులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

ఆమనగల్‌లో కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం

కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా సోమవారం ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్ ఆధ్వర్యంలో ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్,



యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, తాలూకా కార్యదర్శులు అలీం, సురేష్ నాయక్, రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఖాదర్, అవ్వారి శివలింగం, సోషల్ మీడియా ఇన్‌చార్జి నాసర్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అవినీతి, అబద్ధాల పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. పూటకో పథకంతో అమలు కాని హామీలతో పబ్బం గడుపుతున్న బీఆర్ఎస్‌ను ఫాంహౌజ్‌కు సాగనంపాలని వారు పిలుపునిచ్చారు. 30 రోజుల అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, సీనియర్ నాయకులు హన్మా నాయక్, వేణుగోపాల్ పంతులు, భాస్కర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, జహంగీర్ అలీ, లక్ష్మయ్య, రాంచందర్ నాయక్, మల్లయ్య, శాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి ఆశీర్వదించండి

కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను తిరిగి మరో సారి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. సోమవారం కార్పొరేషన్‌లోని హైదర్షాకోట్‌లో 3,4 వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లో అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే ముందుటారన్నారు. కార్యక్రమంలో మేయర్ మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, సాగర్ గౌడ్, పద్మావతి పాపయ్య, అస్మాబీన్, సంతోషిరాజిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు మాలకిరత్నం, డైరెక్టర్లు రాజనాయక్, సాయిబాబ, లక్ష్మీబాయ్, పాయకులు నాగరాజు, మల్లేష్‌యాదవ్, వెంకటేష్, పెంటయ్య, రాజక్‌బాయ్, రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంచిరెడ్డి కిషన్ రెడ్డికే ఆర్ఎంపీ, పీఎంపీల మద్దతు





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆర్ఎంపీ, పిఎంపీల మద్దతు మంచిరెడ్డి కిషన్ రెడ్డికే ఉంటుందని ఆర్ఎంపీ, పీఎంపీల యూనియన్ నాయకులు ప్రకటించారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనానికి స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని ఆహ్వానించారు. ఆయనను ఘనంగా సన్మానించారు. ఆర్ఎంపి, పిఎంపీలకు గుర్తింపు తీసుకురావడంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కృషి చేశారని వారు కొనియాడారు. సమాజంలో తమ వృత్తికి సమ ప్రాధాన్యం ఇస్తూ, ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారని చెప్పారు. ఈ తరుణంలో మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు తాము కృషి చేయనున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ పి.ఎం.పి డాక్టర్ల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.





ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో సోమవారం యువ నాయకుడు ఏన్నెడ్ల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు 50 మంది కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో పార్టీలో చేశారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పవన్ వాల్మీకి తన అనుచరులతో నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ రాములు, శంకర్ రెడ్డి, సిమ్మారెడ్డి, శ్రీరామ్, కృష్ణయ్య, చిత్తరంజన్ దాస్, వార్డు మెంబర్ రవీందర్‌రెడ్డి, దాసరి జంగయ్య, నాగుల శ్రీనివాసులు, గాజుల సత్తయ్య, ఇటమోను శీను, కరెంటు యాదయ్య విష్ణుమూర్తి, కావలి రామకృష్ణ, భీమ్లా నాయక్, పాండు నాయక్, లక్ష్మణ్ నాయక్, కర్ణాకర్, కాంతిరెడ్డి, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 1న రాహుల్ గాంధీ కల్వకుర్తికి రాక



నవతెలంగాణ-ఆమనగల్

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 1న కాంగ్రెస్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ప్రధాన నాయకులు రాహుల్ గాంధీ విచ్చేస్తున్నట్టు సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి తెలిపారు. సోమవారం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్ తదితరులుతో కలిసి ఆయన మాట్లాడారు. దేశ ఐక్యత కోసం పాటుపడుతున్న రాహుల్ గాంధీ పాల్గొనే సభలో కాంగ్రెస్ అభిమానులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈసమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్, బిచ్యా నాయక్, డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ నాయకుడు సుభాష్ యాదవ్

నవతెలంగాణ-మర్పల్లి

టీడీపీ చేవెళ్ల పార్లమెంట్ అధ్యక్షుడు గూడెం సుభాష్ యాదవ్, టీడీపీ రాష్ట్ర నాయకుడు పరిగి చంద్రయ్య తన అనుచరులతో కలిసి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి రేవంత్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





వంశీచంద్‌రెడ్డి సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పలువురు సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం కల్వకుర్తిలో జరిగిన సమావేశంలో గ్రామానికి చెందిన పాండు, శ్రీశైలం, మహేష్, కృష్ణయ్య, దేవేందర్, నందు గౌడ్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు టేకుల మహేందర్ రెడ్డి, విఠలయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, నాయకులు సంతోష్ కుమార్, శ్రీను, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి




నవతెలంగాణ-మహేశ్వరం

వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ ముని అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో అవేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవేర్ సంస్థ పేద ప్రజలకు అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గ్రామంలో 145 మందికి కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచితంగా వైద్యం అందించి, మందులు పంపిణీ చేశారు. అవేర్ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అవేర్ సంస్థ నిర్వహణాధికారి వెంకన్న డాక్టర్లు బాల ఆర్క్, మహంతి, మేనేజర్ బాలక్రిష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకాష్ గౌడ్‌ను భారీ మోజార్టీతో గెలిపిస్తాం

- సహకార సంఘం వైస్ ఛైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను తిరిగి భారీ మెజార్టీతో గెలిపిస్తామని నార్సింగి సహకార సంఘం వైస్ ఛైర్మెన్ కమలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం నార్సింగిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలో మరోసారి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపు ఖాయమన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రకాష్‌గౌడ్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త గెలుపు కోసం నెల రోజుల పాటు నిరంతరం పని చేయాలని కోరారు.




చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల కేంద్రంలో సోమవారం దేవకి గార్డెన్‌లో జులపల్లి గ్రామానికి చెందిన కడారి పాండు యాదవ్ చిన్నారుల పట్టు వస్త్రాలంకారణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యువ నాయకుడు గౌతరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, అశోక్, రాఘవేందర్, వార్డు సభ్యులు గోవర్ధన్, కల్వకోల్ పాండు, వేణు, ఆకుల జంగయ్య, నాగయ్య, విజేందర్, బాలకుమార్ గౌడ్, రాఘవేందర్, సంజీవ్, లక్ష్మణ్, కడారి రామచంద్రి, కడారి రమేష్, కడారి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ సెకండ్ లిస్టులో కొమ్ము శ్రీనివాస్ యాదవ్‌కు టికెట్ ఖరారు

నవతెలంగాణ-తలకొండపల్లి



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం బహుజన సమాజ్ పార్టీ సెకండ్ లిస్ట్ విడుదల చేసింది. 43 మందితో కూడిన అభ్యర్థుల రెండో జాబితాను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విడుదల చేశారు. సోమవారం లక్డీకపూల్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెండో జాబితాకు సంబంధించిన వివరాలను ఆర్ఎస్పీ వెల్లడించారు. అభ్యర్థులను ప్రకటించగా రెండో జాబితాలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పేరును ఖరారు చేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలోని బోయిని జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ రూ. 3 వేలు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ 50 కేజీల బియ్యం, ఓరుగంటి వెంకట్ రెడ్డి రూ. 3 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రాంపురం యాదయ్య, వార్డు సభ్యులు బక్కి మహేష్, మాజీ వార్డు సభ్యులు యాదయ్య, జంగయ్య విజయ్, యాదయ్య, జంగయ్య కిష్టయ్య, రామ చంద్రయ్య, రాజేష్, సతయ్య, శివయ్య, జంగయ్య, పాముల రాములు, బోయిని శేఖర్, బిక్షపతి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



సొసైటీ సమావేశం రసాభాస..





- ధాన్యం కొనుగోళ్లలో లక్షల రూపాయల అవినీతి
- సొసైటీ సిబ్బందిపై చర్యలకు రైతుల డిమాండ్
- అవినీతి జరగలేదంటున్న సీఈవో ధన్‌రాజు
- విచారణ జరిపిస్తానమి చైర్మన్ వెంకట్‌రెడ్డి హామీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

దండుమైలారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం సేకరణలో అవినీతి జరిగిందని రైతులు ఆందోళన దిగారు. సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకున్నారు. అవినీతికి పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తి విచారణ జరపాలని పట్టుబట్టారు. ఏడు పంటల్లో లక్షల రూపాయల అవినీతి చోటుచేసుకుందన్నారు. అధికారులు రాసుకున్న లెక్కలను బయటకు చేశారు. దాంతో సమావేశంలో రసాభాస కొనసాగింది. మరోవైపు సొసైటీలో ఎలాంటి అవినీతి చోటు చేసుకోలేదని సదరు చైర్మన్, అధికారులు సమాధానమిచ్చారు. అయినా రైతుల శాంతించలేదు. దాంతో సమావేశాన్ని అర్థాంతరంగా ముగించారు. అందుకు సంబంధించిన వివరాలు.

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం సొసైటీ చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశం ప్రారంభం కాగానే చైర్మన్ ఎజెండా చదువుతుండగా రైతులు అడ్డుకున్నారు. గత మూడు సంవత్సరాల్లో ఏడు పంటల ధాన్యం సేకరణ ద్వారా వచ్చిన అదనపు ఆదాయం ఏం చేశారని ఆ లెక్కలు చెప్పాలని పట్టుబట్టారు. ఈ సేకరణ సందర్భంగా ప్రభుత్వం బస్తాకు 41 కిలోల 600 గ్రాముల చొప్పున ధాన్యం సేకరణ చేయాలని నిబంధన ఉందన్నారు. అయితే తరుగు పేరుతో బస్తాకు 42 కిలోల నుంచి 45 కిలోల మేర రైతుల నుంచి సొసైటీ అధికారులు ధాన్యం సేకరించారన్నారు. ఈ ప్రకారం సుమారు రూ.66,000 బస్తాలు ధాన్యం కొనుగోలు చేశారన్నారు. ఒక సీజన్‌లో అదనంగా రైతుల నుంచి రూ.2లక్షల 64వేల మిగులు ఆదాయం సొసైటీకి వచ్చిందన్న చెప్పారు. ఈ ప్రకారం ఏడు సీజన్‌లో రూ.18లక్షల 48 వేల మిగులు ఆదాయం సమకూరిందన్నారు. ఈ మిగిలిన డబ్బును ఎంత ఖర్చు చేశారని పాలకవర్గ సభ్యులను నిలదీశారు. ఈ డబ్బును సొసైటీ లెక్కల్లో చూపించకుండా, ప్రయివేటు వ్యక్తుల ఖాతాల్లో జమ చేసి కాజేశారన్నారు. దానికి సంబంధించిన జీరాక్స్ పత్రాలను మీడియాకు చూపించారు. ఈ క్రమంలోనే తాము రూ.2లక్షల చొప్పున సిబ్బంది డబ్బులు వాడుకున్నట్టు సీఈఓ ధనరాజు సమావేశంలోని అంగీకరించారు. ఆ డబ్బులు తాను తిరిగి చెల్లిస్తామని చెప్పారు. దాంతో సమావేశంలో మరింత గందరగోళం చోటుచేసుకుంది. అయితే సొసైటీ నిధులను ఎలాంటి అవినీతి చోటు చేసుకోలేదని చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి తెలిపారు. సొసైటీకి సంబంధంలేని తాము వ్యక్తిగతంగా రాసుకున్న పేపర్లను సొసైటీలో అవినీతి జరిగిందని ఆరోపించడం సరికాదని చెప్పారు. సొసైటీలో ఎలాంటి అవినీతి చోటు చేసుకోలేదని సమాధానం ఇచ్చారు. దాంతో గందరగోళం చోటుచేసుకుంది. ధాన్యం సేకరణలో మిగులు డబ్బులను సిబ్బంది వాడుకున్నట్టు వచ్చిన ఆరోపణలపై వెంటనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చైర్మన్ వెంకట్ రెడ్డి సమావేశంలో రైతులకు హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఇటు రైతులు అటు పాలకవర్గం మధ్య ఆందోళన చోటు చేసుకుంది. దాంతో సమావేశాన్ని అర్థాంతరంగానే ముగించారు.

లక్షల రూపాయల అవినీతి..

సొసైటీలో లక్షల రూపాయల మేర అవినీతి జరిగిందని, అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు సీతయ్య, మల్లేష్, ఐలయ్య, దానయ్య, గాలయ్య, పురుషోత్తం, నర్సింహ, పురుషోత్తం, ఐలయ్య తదితరులు డిమాండ్ చేశారు. వారు విలేకరులతో మాట్లాడుతూ.. సొసైటీలో అవినీతి చోటుచేసుకుందని చెప్పారు. వెంటనే విచారణ జరపాలని అధికారులను కోరారు. ఒక బస్తాకు నాలుగు కిలోల చొప్పున తరుగు తీశారని చెప్పారు. ఒక సీజన్ కు 66 వేల బస్తాలు కొనుగోలు చేసినట్టు చెప్పారు. ప్రతి సీజన్‌లో రూ.2లక్షల 64వేల చొప్పున ఏడు సీజన్లకు రూ.18 లక్షల 48వేల ఆదాయం రాగా ఈ డబ్బు పక్కదారి పట్టిందన్నారు. ఈ డబ్బును పక్కదారి పట్టించడంలో ప్రధానంగా అధికారుల పాత్ర ఉందని చెప్పారు. వారిపై వెంటనే విచారణ జరిపించి, అవినీతికి పాల్పడిన సొమ్మును రికవరీ చేయాలని, అధికారులను సస్పెండ్‌చేయాలని డిమాండ్ చేశారు.

సొసైటీలో అవినీతి జరగలేదు చైర్మన్ వెంకటరెడ్డి

సొసైటీలో ఎలాంటి అవినీతి చోటు చేసుకోవాలని చైర్మన్ వెంకటరెడ్డి విలేకరులతో తెలిపారు. తమ వ్యక్తిగతంగా రాసుకున్న పేపర్లను సొసైటీకి ఎలా ఆపాదిస్తారని అన్నారు. ఆ పేపర్లు నిజమైనట్లు ఆరోపించడం సరికాదన్నారు. సొసైటీకి సంబంధించిన నిధులు పైసా కూడా అవినీతి జరగలేదన్నారు. ఒకవేళ్ల రైతులు ఆరోపిస్తున్నట్లు ధాన్యం సేకరణ డబ్బుల్లో అవినీతి జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారుల ద్వారా విచారణ జరిపిస్తామని చెప్పారు. ధాన్యం సేకరణ వచ్చిన డబ్బులు సిబ్బంది వాడుకున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారని, అదే నిజమైతే అధికారులపై చర్యలు ఉంటాయని చెప్పారు.



తల్లోజు ఆచారి విస్తృత ప్రచారం

- ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ
- మాజీ మంత్రితో కలిసి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒక్కసారి అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన కల్వకుర్తిలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరికీ ఇచ్చారు అవకాశం తనకు ఒకసారి అవకాశం కల్పించాలని ఓటర్లను వేడుకున్నారు. పదవులకోసం పార్టీలు మారకుండా సిద్ధాంతాలకు కట్టుబడి కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా గత 30 సంవత్సరాలుగా అనేక పర్యాయాలు అలుపెరుగని పోరాటం చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. గత ఎన్నికల్లో రెండు పర్యాయాలు అతి తక్కువ ఓట్లతో ఓటమి పాలైన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆచారి సమక్షంలో బీజేపీలో చేరారు. అంతకు ముందు మహిళలు, బీజేపీ నాయకులు, ఆచారి అభిమానులు పెద్ద సంఖ్యలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నార్సింగిలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం





నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం నార్సింగి 8వ వార్డులో నార్సింగి కౌన్సిలర్ పత్తి ప్రవీణ్‌కుమార్, వైస్ ఛైర్మెన్ వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మరోసారి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంల్లో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహ, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, వైస్ ఛైర్మెన్ వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్, పత్తి ప్రవీణ్‌కుమార్, కో-ఆప్షన్ సభ్యులు మహిముద్ ఆలీ, డైరెక్టర్ రాజుకుమార్, నాయకులు రమేష్‌యాదవ్, రాజేష్‌యాదవ్, మహేష్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శానిటేషన్‌పై శ్రద్ధ తీసుకోవాలి

- వార్డుల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-గండిపేట్

వార్డులను పరిశుభ్రంగా ఉండటానికి తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 3 వార్డు పెద్దమ్మగుడి, 16వ వార్డు సౌబాగ్యనగర్, 5వ వార్డు సాయిరాం ఎంక్లేవ్ కాలనీలో కమిషనర్ అఖస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. చేత్త సేకరణ పక్రియ సక్రమంగా జరిగే విధంగా కృషి చేయాలన్నారు. రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ నరేష్, జవాన్లు మల్లేష్, వెంకటేష్, కృష్ణ, రాము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి జడ్పీటీసీ ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన వడ్డె సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ సోమవారం సత్తయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి తక్షణ సహాయంగా జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చూసి పార్టీలోకి వలసలు



- ఎమ్మెల్యే మహేష్ రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పరిగి

అభివృద్ధిని చూసి పార్టీలోకి వలస వస్తున్నారని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలం బుద్లాపూర్ గ్రామం మంచినీళ్ళ బావి తండాకు చెందిన గోవర్దన్ గౌడ్, సర్పంచ్ పండు, ఉపసర్పంచ్ తుల్జా నాయక్, మాజీ సర్పంచ్‌రామ్ చంద్రయ్య, 50 మంది కాంగ్రెస్ నాయకులు జడ్పీటీసీ నాగిరెడ్డి, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ గ్రామాలాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. నేడు గ్రామాల రూపురేఖలే మారిపోయాయన్నారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటికలు, డంపింగ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పార్టీలకతీతంగా ఎంతో మందికి సంక్షేమ పథకాలు అందజేశామని తెలిపారు. కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చీకటి బతుకులే

- కాంగ్రెస్‌వి స్కాంలు బీఆర్ఎస్‌వి స్కీంలు
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లి జడ్పీటీసీ ప్రమోదిని

నవతెలంగాణ-తాండూరు

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చీకటి బతుకులు కమ్ముకుంటాయని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లి జడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. సోమవారం బషీరాబాద్ మండలం కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి గడప గడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలోకు వివరించారు. ఆమె మా



ట్లాడుతూ..కాంగ్రెస్ హయాంలో స్కాములే తప్ప అభివృద్ధి శూన్యమని బీఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రోహిత్ రెడ్డిని మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కరుణా



అజయ్ ప్రసాద్, మండలాధ్యక్షుడు నార్సి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనురాధ, సర్పంచ్ ప్రియాంక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అవినీతి పాలనను అంతం చేయాలి



- కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటీ

నవతెలంగాణ-కుల్కచర్ల

రాష్ట్రంలో అవినీతి పాలనను అంతం చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటీ అన్నారు. సోమవారం మండలం బండవెల్కిచర్లలోని ఏకశిలా పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలిం



గేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బీజేపీ గెలుపునకు కుల్కచర్ల, చాపల గూడెం, ఇప్పాయిపల్లి, కుసుమ సముద్రం, తదితర గ్రామాలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీకి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, మండలా



ధ్యక్షుడు మహిపాల్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మహిపాల్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రాణం పోయినా బీఆర్ఎస్ పార్టీ మారను

- మల్లేపల్లీ పీఏసీఎస్ డైరెక్టర్ గుడ్ల సాయమ్మ

నవతెలంగాణ-దోమ

ప్రాణం పోయినా బీఆర్ఎస్ పార్టీ మారననీ మల్లేపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ గుడ్ల సాయమ్మ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మల్లేపల్లిలో మండల కాంగ్రెస్ నాయకులు మోస పూరిత మాటలతో, మాయ మాటలు జెప్పి కాంగ్రెస్ కండువా కప్పరాని పీఏసీఎస్ డైరెక్టర్ దొడ్ల సాయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మండలాధ్యక్షుడు గోపాల్ గౌడ్, వైస్ ఎంపీపీ మల్లేషం, పీఏసీఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి అధ్వర్యంలో ఆమె బీఆర్ఎస్



కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ నాయకులు గింత దిగజారుడు రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు. దాదాపుగా 30 ఏండ్లు నుండి కొప్పుల హరీశ్వర్ రెడ్డి వెంటనే ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో నర్సింహులు, చిన్న నర్సింహులు, గ్రామాధ్యక్షులు రమేష్ నాయక్, దోడ్ల అంజిలయ్య, గున వర్ధన్, అంజిలయ్య, సిద్ది రాములు, చెందర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మా నాన్నను గెలిపిస్తే ప్రతి పేదవారికీ ఇందిరమ్మ ఇండ్లు



- వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య

నవతెలంగాణ-ధారూర్

మండల పరిధిలోని మైలారం నాగ్సన్‌పల్లి, తరిగోపుల గ్రామాల్లో అనన్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలో ఉన్న కాంగ్రెస్ హామీలను, 6 గ్యారెంటీ పథకాలను పలు గ్రామస్తులుకు వివరించారు. ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకు ఓటు వేసి వాళ్ల నాన్నను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాములు, మండలం మైనార్టీ అధ్యక్షులు గఫర్, ఉప్పరి కృష్ణ పి శ్రీనివాస్, కృష్ణయ్య, ఎల్ శ్రీనివాస్, ఎల్ మోహన్, గడ్డల కిష్టమ్మ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-దోమ

మండల కేంద్రానికి చెందిన పరిగి తాలూకా టీవీ9 రిపోర్టర్ పవన్ కుమార్ రెడ్డి తల్లి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకొన్న ఉమ్మడి రంగారెడ్డి మాజీ డీసీసీబీ చైర్మెన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మండల టీడీపీ అధ్యక్షులు విజయభాస్కర్ గౌడ్, హెచ్.పీ గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్, రాకొండా వెంకటయ్య నాచారం యాదయ్య, అంజిబాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి అండగా కేయంఆర్



నవతెలంగాణ-దోమ

మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, తన అనుచరుల ద్వారా బాధితకుటుంబానికి తక్షణ సాయంగా రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్ష్మయ్య, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, వార్డ్ సభ్యులు బెస్త లక్ష్మణ్, బండిసాయిలు, గ్రామస్తులు తెలుగు అనంతయ్య, బిచ్చయ్య, బాల కిష్టయ్య, బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, వీరయ్య, మహమ్మద్ పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని ఊటుపల్లికి చెందిన బండి సుజిన్ మృతిచెందారు. అదేగ్రామానికి చెందిన బారాది శ్రీనివాస్‌రెడ్డి తక్షణసాయంగా బాధిత కుటుంబానికి రూ.2 వేలు ఆర్థికసాయం అందజేసి కుటుంసభ్యులను పరామర్శించారు.

శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం



● బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగుర వేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి అరికేపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారనగర్‌లో గల తుల్జా భవాని అమ్మ వారి దేవాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందన్నారు. తనను మళ్ళీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి మరువలేనిది



● బీజేపీ నేత మొవ్వా

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి మరువలేనిదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనేబీజేపీ నేత మొవ్వా సత్యనారాయణ అన్నారు. హైటెక్ సిటీ సైబర్ టవర్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా గచ్చిబౌలి జీయంసి బాలయోగి స్టేడియంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభకు ఆయన హాజరై మాట్లాడారు.. హైటెక్ సిటీ అభివృద్ధికి చంద్రబాబు చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి కుటుంబ సభ్యులు, ప్రసాద్, లీలా ప్రసాద్, గిరి, సత్యనారాయణ, కిలారి ప్రసాద్, సాంబయ్య, ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సంగారెడ్డి జిల్లా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ బీహెచ్ఈఎల్ హాకీ గ్రౌండ్‌లో 30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల వయస్సు గల స్త్రీపురుషుల కోసం త్రో, జంప్స్, పరుగు వంటి అనేక క్రీడలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారు తమ చురుకైన, శక్తిని ప్రదర్శించారు. భారతీయ విద్యాభవన్‌లోని ప్రభుత్వ పాఠశాల, బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ ఉపాధ్యాయులు తమ ఉత్తమ ప్రదర్శనల ను అందించారు. రాములు, సందీప్ రెడ్డి, సంతోష్, వి.కిరణ్మయి, కే.రాధ, జ్యోతి, ఎం.స్వప్న ప్రశాంతిలు పాల్గొని పలు పతకాలను కైవసం చేసుకున్నారు. వీరిని స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీవాణిలు అభినందించారు.

ఆచార్య ముదిగొండ రచనల ఆవిష్కరణ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య తన జీవితంలో ఆచరించినట్లే తన రచనల్లో కూడా రాస్తారని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వెలిచాల కొండల రావు అన్నారు. ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య సుదీర్ఘ కాలం పాటు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా, శాఖాధ్యక్షులుగా పనిచేసి, తర్వాత శ్రీ సత్య సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ లో ఆచార్యులుగా పనిచేశారని తెలిపారు. ఆయన రచించిన పుస్తకాలు 'కెమోమిల్లా' (కథానికల సంపుటి), మానససరోవరంలో స్వర్ణహంస (దీర్ఘ కవిత) ఆవిష్కరణోత్సవం హైదరాబాద్, ఖైరతాబాద్ లో క్షేత్ర హోటల్‌లో జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన మాజీ ఐఏఎస్ అధికారి కె.సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఆచార్య ముదిగొండ వీరభద్ర కు నా అనుబంధాన్ని వివరిస్తూ ఆయన నిరంతర అధ్యయనశీలి అనీ, ఆయన రచనలు సాహిత్యానికి నూతన చైతన్యాన్ని తీసుకొస్తాయని, జాతిని జాగృతం చేస్తాయని పేర్కొ న్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న హెచ్‌సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆచార్య ముదిగొండ వారు నిలువెత్తు ప్రేమకు ప్రతిరూపంగా వ్యాఖ్యానించారు. కవిత్వం రాయడానికి దాన్ని ఆస్వాదించడానికి అత్యంత ముఖ్యమైనది మనుషుల పట్ల ప్రేమ అని, దాన్ని సిద్ధాంతీకరిస్తూ 'మానస సరోవరంలో స్వర్ణ హంస' కావ్యాన్ని రాశారని ఆచార్య దార్ల పేర్కొన్నారు. కవిత్వం మానవునికి తన జీవన పరమార్ధాన్ని తెలియజేసేలా ఉండాలనీ, అప్పుడే నిజమైన కవిత్వమనీ వెలువడుతుందనీ వీరభద్రయ్యగారు తన కావ్యంలో వివరించారని ఆచార్య దార్ల సోదాహర ణంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆచార్య పిల్లల మర్రి రాములు, తెలంగాణ మహిళా విశ్వవిద్యా లయం ప్రిన్సిపాల్ ఆచార్య వారిజారాణి, ప్రసిద్ధ సాహితీవేత్తలు, అధ్యాపకులు డా. వాణీకుమారి, డా.ధూర్జటి లక్ష్మి డా. జె భారతి డా. చెన్నమనేని పద్మజ, డా.కష్టారావు, డా. పాండయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెతుకు ఆనంద్ విజయం తథ్యం



● పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పడిగళ్ళ అశోక్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

మెతుకు ఆనంద్ విజయం తథ్యమని పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పడిగళ్ళ అశోక్ అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికారాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. త్వరలోనే 300 మందితో బీఆర్ఎస్‌లో చేర నున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ స్థానికుడు కాదని పేర్కొన్నారు. కర్నాటకు చెందిన వ్యక్తి కాబట్టే మంత్రిగా ఉన్న సమయంలో కూడా వికారాబాద్‌కు ఏం చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్‌ను వికారాబాద్‌లో ఓడించాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి యాదగిరి, పట్టణ అధ్యక్షులు చింతకింది శ్రావణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. శేఖర్, జిల్లా ట్రెజరర్ అరుణ్ ప్రసాద్, సోషల్ మీడియా ఇన్‌చార్జి జయరాములు, సలహాదారులు వై. నర్సింలు, రాజు భాను, సంతోష్‌రెడ్డి, నరేష్, ప్రశాంత్, చందు పాల్గొన్నారు.

'అభివృద్ధి చేశాను ఆదరించండి'

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి, గెలిపించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడం గ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 13వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీ లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీ లకు చెందిన పలువురు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడు తూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి తన ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభి వృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మహేశ్వరం సీటు కోసం ప్రతిపక్ష పార్టీలు ఢిల్లీలో చర్చిస్తున్నారంటేనే మన కార్యకర్తలు, నాయకుల బలం ఎంత ఉందో తెలుస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి కేసీఆర్ ప్రభుత్వం ద్వారా పార్టీలకతీతంగా లబ్ది చేకూరిందన్నారు. 30 రోజులు నా కోసం పని చేయండి.. ఆ తర్వా త మీ కోసం ఐదేళ్లు పనిచేస్తానని హామీ ఇచ్చారు. రైతు భీమా లాగా 93 లక్షల మందికి భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. మహిళలకు ప్రతి నెల రు.3వేల సహాయం అందించనున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో మీరే అభ్యర్థులుగా ప్రజల్లోకి వెళ్ళి, కారు గుర్తుకే ఓటేయ్యాలని ప్రజలను కోరాలని కార్యకర్తలకు సూచించారు.

పార్టీలో చేరిన నరసింహ మాట్లాడుతూ బాలాజీ నగర్ అభివృద్ధికి సబితా ఇంద్రారెడ్డి గతంలో ఎంతో చేశారని గుర్తుచేశారు. బాలాజీ నగర్ మొత్తం సబితా ఇంద్రా రెడ్డికే పూర్తి మద్దతు తెలుపుతూ, రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. వడ్డెర సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోలేదన్నారు. సబితా ఇంద్రారెడ్డి మా సమస్యలను పరిష్కరించి, మాకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారన్నారు. వడ్డెర సంఘం పూర్తిగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నాయకులు కాట్రావత్ నరసింహ, నర్సింగ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు నాగేష్, బాణావత్ మోతిలాల్, అంగోజ శ్రీను పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబం తప్ప ఏ వర్గమూ సంతోషంగా లేదు

హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబం తప్ప, ఏ వర్గమూ సంతోషంగా లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో తాను గెలుపొందితే న్యాయం, ధర్మం, ప్రజాస్వామ్యం గెలిచినట్టే అన్నారు. గజ్వేల్‌లో ఎవరు గెలిస్తే వారిది ప్రభు త్వం అధికారంలోకి వస్తుంది అని సెంటిమెంట్ ఉందని, బీజేపీ గెలవాలి, ఆ వరంపర కొన సాగాలని ఆశిస్తున్నట్టు చెప్పారు. శామీర్ పేటలోని తన నివాసంలో బీజేపీ గజ్వేల్ నియోజకవర్గం ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఈటల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గజ్వేల్‌లో కండువా వేసుకోని బీజేపీ కార్యకర్తలు అనేక మంది తనకు అండగా ఉంటారని చెప్పారు. గజ్వేల్‌లో అవ సరం లేకున్నా గుంజుకున్న వ్యవసాయ భూము లన్నీ వాపస్ ఇస్తాం అన్నారు. భూములు ఇచ్చిన వారికి ఇవ్వాల్సిన బకాయిలు అన్నీ అందిస్తామని చెప్పారు. గజ్వేల్‌లో బీజేపీ నాయకులను ప్రలో భపెట్టే ప్రయత్నం చేస్తారని, వినకపోతే హెచ్చ రికలు జారీ చేస్తారని, అదీ వినకపోతే ప్రత్య క్షంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తారనీ, వీటన్నిటినీ తట్టుకునేందుకు మానసికంగా సిద్ధంగా ఉండాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ తక్కువ సమయం లో తాను ఇంటింటికీ వెళ్లే అవకాశం లేదని, కార్య కర్తలుగా రోజూ మీరే ఆ పని చేయాలని సూచించారు. ప్రతీ మూడు రోజుల కోసారి గ్రామంలో ఊరేగింపు చేయాలని, బయటి నుంచి వచ్చే నాయకులతో కార్యక్రమాలు చేయాలని, తాను కూడా అన్ని గ్రామాల్లో పర్యటిస్తానని చెప్పారు. గజ్వేల్‌లో తాను పోటీ చేయడంతో సర్పంచ్, ఎంపీటీసీ లకు గౌరవం పెరిగిందన్నారు. అం దరికీ పైసలు అందాయని, తాను ఇక్కడికి రాక పోయి ఉంటే ఈ పైసలు వచ్చేవా..? అని, ఇది వారికి.. ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పండి అని సూచించారు. సీఎం కేసీఆర్ నిజాం సర్కార్ కంటే ఎక్కువ హుకుం జారీ చేసి, దౌర్జన్యంతో అధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నారన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అన్నీ హుకుంలే ఉంటాయని, దీన్ని నిలువరించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బతికి ఉన్నంత వరకు వారి కుటుంబ సభ్యులే పార్టీ అధ్యక్షులుగా ఉంటా రని, వారే ముఖ్యమంత్రులుగా ఉంటారు తప్ప వేరే వారికి అవకాశం ఇవ్వరన్నారు.

మరోసారి ఆశీర్వదించి గెలిపించాలి





- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- చింతపట్లలో

బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ

నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిక మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం రాత్రి యాచారం మండల పరిధిలోని చింతపట్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభను ఉద్దేశించి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందించిన అండతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. నిరంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి అందుతున్నాయని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే నిరపేదలకు తనవంతు సహాయ సహకారాలు అందించినట్టు తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో ఎంతోమంది పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినట్టు గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన రైతుబంధు, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, దళితబంధు, బీసీ బంధు వంటి పథకాలతో ప్రతి ఒక్క కుటుంబం లబ్దిపొందుతుందని తెలిపారు. సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చింతపట్ల నాయకులు బుల్లెట్ నర్సిరెడ్డి, కాగితే వెంకటరెడ్డి, సింగారం వెంకటయ్య, మధుకర్ రెడ్డి, శ్రీశైలం, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



- కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కార్యకర్తలను, నాయకులకు పిలుపునిచ్చారు. సోమవారం యాచారం మండల పరిధిలోని గున్‌గల్‌లో బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాలుగా అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయారని అన్నారు. ఇ.పట్నం నియోజకవర్గంలో ఏ ఒక్కరి నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, మూడెకారాల భూమి నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కొంచారి కృష్ణ, కొంచారి యాదయ్య, గొట్టం రవి, ఒంటి శ్రీనివాస్, బురికి శ్రీకాంత్, వీరమల్ల రవి, మేడి పల్లి పవన్, కొంచారి విక్రం, కొంచారి శ్రావణ్ కుమార్, అశ్వల జగదీష్, గొట్టం సాయి కిరణ్, మనోష్, సంజయ్, శేషు, చందు, శివకుమార్, మధుకర్, సంపత్, శ్యాం ప్రసాద్, శివ ప్రసాద్, శ్రీనాథ్, ప్రణీతి తదితరులు ఉన్నారు. వీరంతా ఇ.పట్నం మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి మద్దతు తెలిపారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ భూపతిగల్ల మైపాల్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు అందుకున్న మల్లారెడ్డి





నవతెలంగాణ-షాబాద్

పీఆర్‌వో యాస మల్లారెడ్డిని మహాత్మా జ్యోతిరావు పూలే బహుజన ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు వరించింది. విద్యావేత్తగా, సామాజిక కార్యకర్తగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, ఉపాధ్యాయుడుగా, అధ్యాపకుడుగా, పాత్రికేయ వృత్తిలో మూడు దశాబ్దాలుగా విద్యా, క్రీడాకారులకు ప్రోత్సాహం, పర్యావరణ తదితర అంశాలలో ఎంతో సేవలందించి ప్రస్తుతం డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వద్ద ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లారెడ్డికి బహుజన సాహిత్య అకాడమీ సంస్థ అవార్డును ప్రదానం చేశారు. సోమవారం నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బహుజన సాహితి అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మల్లారెడ్డికి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న మల్లారెడ్డి మాట్లాడుతూ... తనకు అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు. మల్లారెడ్డి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల మంత్రి మహేందర్ రెడ్డి, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిలు అభినందించారు. అలాగే షాబాద్ మండల పరిధిలోని నరేడ్లగూడ గ్రామానికి చెందిన హైతాబాద్ జంగయ్య కూడా ఈ ఆవార్డుకు ఎంపికైయ్యాడు. జంగయ్యకు నల్లా రాధాకష్ణ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ ఎంపీపీ కరుణాఅజయ్ ప్రసాద్, బండ్లగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, మంద రవీందర్‌రెడ్డి, పీఆర్టీయూ షాబాద్ మండల అధ్యక్షుడు సుదర్శన్ పాల్గొన్నారు.



అవరోధాలెన్నున్న కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

- కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి కోదండరెడ్డి
- మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-యాచారం

పార్టీలో ఎన్ని అవరోధాలు ఉన్నా కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండ రెడ్డి అన్నారు. సోమవారం కోదండరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ గెలుపునకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ ఏదేమైనా ఈసారి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు అందరం సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ఇప్పటి నుంచే కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కె. గురునాథరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పాండురంగారెడ్డి, మున్సిపల్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, సీనియర్ నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగురవేస్తాం

- బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో పలువురు చేరిక



నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండల పెద్దమ్మ తండాకు చెందిన ఇతర పార్టీలకు చెందిన పలువురు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్, బీజేపీ గ్రామాధ్యక్షులు మోహన్‌నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు శ్రీశైలం నాయక్ ఆధ్వర్యంలో సోమవారం పలువురు పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోనికి, ప్రజలు తమ వెంటే ఉన్నారని అన్నారు. ఇతర పార్టీల నుంచి బీజేపీ లోకి చేరిన నాయకులు రాములునాయక్, లక్ష్మణ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, దేవేందర్‌నాయక్, రమేశ్‌నాయక్, సంతోష్ నాయక్, శంకర్‌నాయక్, భాస్కర్‌నాయక్, మధు నాయక్, దేవేందర్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం

- మలక్‌పేట్ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అక్బర్

నవతెలంగాణ - సంతోష్ నగర్

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీమ్‌లతో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని మలక్‌పేట్ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, హైదరాబాద్ నగరం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. అవినీతి, బంధుప్రీతి, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గం అడ్డాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, నాయకులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, బాబు శ్రీనివాస్, మదన్ బాబు జఫర్ ఇక్బాల్, శ్రీనివాస్ రెడ్డి, గంట్లల కృష్ణ, మహేష్, చక్రపాణి, తదితరులున్నారు.